# గుడిసెవాసుల సంబురాలు

- నన్నపునేనికి ఘన స్వాగతం
- అర్హులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ
- హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే నరేందర్
- హర్షం వ్యక్తం చేస్తున్న గిరిప్రసాద్‌నగర్ వాసులు



మహిళలతో సెల్ఫీ తీసుకుంటున్న ఎమ్మెల్యే నరేందర్

ఖిలావరంగల్, అక్టోబర్ 7: గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్‌లోని గిరిప్రసాద్‌నగర్ గుడిసెవాసుల చిరకాల వాంఛ అయిన ఇండ్ల స్థలాల పట్టాలు చేతికి అందడంతో సంబురాలు జరుపుకున్నారు. పట్టాలు అందించేందుకు శనివారం కాలనీకి వచ్చిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు స్థానికులు కోలాటాలు, డప్పు వాయిద్యాలతో పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై అర్హులకు ఎమ్మెల్యే పట్టాలు పంపిణీ చేసి మాట్లాడారు. 2016లో తాను మేయర్‌గా ఉన్నప్పుడు గుడిసె ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలకు మౌలిక వసతులు కల్పించి, పట్టాలు అందజేస్తానని ఇచ్చిన హామీని నేడు నిలబెట్టుకున్నానని చెప్పారు. ఇంటింటికీ మిషన్ భగీరథ పథకంలో నల్ల కనెక్షన్లు ఇప్పించామన్నారు. గిరిప్రసాద్‌నగర్‌లోని వీధుల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, ఇంటి నంబర్లు ఇచ్చామన్నారు. చెప్పినట్లుగానే గిరిప్రసాద్‌నగర్‌లో 481 మందికి పట్టాలు అందించి గుడిసెలకు హక్కుదారులను చేయడం సంతోషంగా ఉందన్నారు.

**కాంగ్రెస్ హయాంలో అన్యాయం**

కాంగ్రెస్ హయాంలో గుడిసెలను తొలగించడం, కాల్చివేసి పేదలకు అన్యాయం చేశారని ఎమ్మెల్యే నరేందర్ విమర్శించారు. వారికి పేద ప్రజలపై ప్రేమ లేకపోగా.. తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. అలాంటి వారు ఓట్ల కోసం కాలనీకి వస్తే నిలదీయాలని పిలుపునిచ్చారు. కరోనా కష్టకాలంలో తాను తూర్పు ప్రజలకు అండగా నిలిచి, 25 వేల మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశానని వివరించారు. నిరుపేదనైన తనను కార్పొరేటర్, మేయర్, ఎమ్మెల్యేను చేసిన ఈ ప్రాంత ప్రజల రుణాన్ని నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి తీర్చుకుంటానన్నారు. తూర్పు ప్రజల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు.

**ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు**

ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి మోమున సంతోషం నింపడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్‌తో పాటు అనేక సంక్షేమ పథకాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని నన్నపునేని గుర్తుచేశారు. రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతులమీదుగా 15,072 మంది లబ్ధిదారులకు ఈ నెల 6న సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఇన్నేండ్లు కనిపించని ముఖాలు దర్శనమిస్తాయని, గుడిసెవాసులకు ఏం చేశారో వారిని నిలదీయాలని కోరారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధితో ప్రజల పక్షన నిలబడిన సీఎం కేసీఆర్ నాయకత్వానికి అండగా నిలువాలని ఇతర పార్టీల నాయకులకు నిక్కచ్చిగా చెప్పాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి తూర్పులో గులాబీ జెండాను మరోసారి ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ, బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు బోగి సురేశ్, గిరిప్రసాద్‌నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎండీ ఉల్ఫత్, డివిజన్ ఇన్‌చార్జి రవి పాల్గొన్నారు.

**గుడిసెవాసులకు బీఆర్‌ఎస్ సర్కారు అండ**

వరంగల్‌చౌరస్తా: గుడిసెవాసుల కష్టాలు తీర్చడానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. 36వ డివిజన్ పరిధిలోని జ్యోతిబసునగర్ ప్రాంతంలో నివాసముంటున్న గుడిసెవాసులకు శనివారం రాత్రి ఆయన పట్టాలు పంపిణీ చేశారు. జీవో 58 ప్రకారం 317 మంది చింతల్ వాసులకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ హయాంలో కనీస వసతులు కల్పించకుండా స్లమ్ ఏరియాలుగా మార్చిన ప్రాంతాలను బీఆర్‌ఎస్ సర్కారు మోడల్ కాలనీలుగా తీర్చిదిద్దుతున్నదన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదిస్తే కాలనీలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, బీఆర్‌ఎస్ నేత సయ్యద్ మసూద్, డివిజన్ అధ్యక్షుడు వేల్పుగొండ యాకయ్య, మర్రి శ్రీనివాస్, చాంద్‌పాషా, షరీఫుద్దీన్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తులు

ఖిలావరంగల్, అక్టోబర్ 7: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల(మహిళలు)లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ పీ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న రెండు ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులకు అభ్యర్థులు గుర్తింపు పొందిన యూనివర్సిటీలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించి ఉండాలని సూచించారు. అలాగే, కంప్యూటర్ ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగానికి కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు బయోడేటాతోపాటు అర్హత సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు గెజిటెడ్ అధికారి ధ్రువీకరణతో ఈ నెల 9 నుంచి 23వ తేదీ వరకు హనుమకొండలోని వరంగల్ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.



ఎడ్యుకేషన్ ఫేర్‌లో పాల్గొన్న ఎండీ రామ్, విద్యార్థులు

## ఎక్సెల్ గ్లోబల్ సర్వీస్ ఎడ్యుకేషన్ ఫేర్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 7: హనుమకొండ కిషన్‌పురలోని జీఎంఆర్ అండ్ జీఎస్ కాంప్లెక్స్‌లో ఎక్సెల్ గ్లోబల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఇమిగ్రేషన్ ఎక్స్‌పో ఎడ్యుకేషన్ ఫేర్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో ఆస్ట్రేలియా, కెనడాలో పీఆర్ ఇంకా వర్క్ విసా గురించి కౌన్సెలింగ్, ఎక్స్‌పర్ట్స్ కౌన్సెలింగ్ సెషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు, పీఆర్ కోసం వస్తున్న వారు చాలా సంతోషాన్ని వ్యక్తం చేసినట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రామ్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ అశ్విన్, రవి, ఆనంద్, తేజస్విని పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

- పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు
- ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి
- సమీక్షలో కలెక్టర్ పీ ప్రావీణ్య



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్, అక్టోబర్ 7: ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం ఆమె ఈఆర్‌వోలు, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, కృష్ణవేణి, ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్‌తో కలిసి ఎన్నికల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్, విద్యుత్, టాయిలెట్లు, మంచినీరు, ఫర్నిచర్ తదితర వసతులు పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది కమిషన్ ఆదేశంలో పని చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రవర్తన నియమావళి అమల్లోకి వస్తున్నందున ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు సిబ్బంది పని చేయాలని సూచించారు. అధికారులు ఎన్నికల మార్గదర్శకాలను సంపూర్ణంగా అధ్యయనం చేయాలన్నారు. ఎన్నికల రిపోర్టులు సకాలంలో సమర్పించేలా పనితీరు పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం నియమించిన ఎఫ్‌ఎస్‌టీ, ఎస్‌ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీ, ఎంసీసీ బృందాలు అంకితభావంతో పని చేయాలన్నారు. అలాగే, ఎనుమాముల మార్కెట్‌లోని స్ట్రాంగ్‌రూం ఏర్పాట్లను సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు పంపాలన్నారు.

**నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ రద్దు**

వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న గ్రీవెన్స్ సెల్‌ను పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు ఫిర్యాదులు చేసేందుకు కార్యాలయానికి రావొద్దని కోరారు.

**డీపీఆర్‌వో కార్యాలయం పరిశీలన**

వరంగల్ డీపీఆర్‌వో కార్యాలయాన్ని కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఎలక్షన్ మీడియా సెంటర్ ఏర్పాటులో భాగంగా మరమ్మతులు ఉంటే పూర్తి చేయించాలని ఏవో శ్రీకాంత్‌ను ఆదేశించారు. అనంతరం డీపీఆర్‌వో అయూబ్ అలీ, ఏవో శ్రీకాంత్, ఎన్నికల సూపరింటెండెంట్ విశ్వనారాయణ, ఏపీఆర్‌వో ప్రేమలతకు మీడియా సెంటర్ ఏర్పాటుపై సూచనలు, సలహాలు అందించారు.

# సీఎం కేసీఆర్‌కు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

**నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేటరూరల్, అక్టోబర్ 7: సీఎం కేసీఆర్‌కు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఆకులతండాలోని కాంగ్రెస్, బీజేపీకి చెందిన 15 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులకు పెద్ది గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గ్రామానికి చెందిన ధరావత్ గణేశ్, బానోత్ యాకూబ్, ధరావత్ మహేందర్, దామెర సుధాకర్, బానోత్ విజయ్, నానెబోయిన ఐలోని, భూక్యా కిరణ్, ధరావత్ శంకర్, ధరావత్ సుక్కీ, ధరావత్ కస్నా, ధరావత్ వసంత, ఆంగోత్ జాంట్రీ, రత్తాపురం అంజయ్య, భూక్యా రమేశ్, మూడు హరితోపాటు మరికొందరు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ యువజన నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, నాయకులు బానోత్ కిషన్‌నాయక్, కూకట్ల రవి, ధరావత్ విజయ్, సమ్మయ్య, మూడు సుక్య, శంకర్‌లింగం, లక్ష్మణ్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న ఆకులతండాకు చెందిన నాయకులు

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Singaraveni Manjula, W/o: Raja Komuraiah, Age: 45 years, Occ: House hold, R/o: H.No. 5-43, Rasool Palli, Mallaram village Bheemadevarapally mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

All that the Residential House with open place property bearing GP H.No. 5-62/2 to an extent of 372.36 Square yards its equivalent to an extent of 311.34 Square meters, Tin plinth area 402.50 Square feets, within the boundaries
East: Open place of Singaraveni Bakkaiah
West: GP Road
North: House of Boini Kumar
South: Open place of Ammula Rajaiah
Is situated Mallaram GP, Rasool Palli village, Bheemadevarapally mandal of Hanamakonda dist
Date: 07-10-2023
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

**IN THE COURT OF Ist Addl JUNIOR CIVIL JUDGE AT WARANGAL**
**OS No:1325 of 2020**
Between:
Smt. Ankam Sunitha ....Plaintiff
And
1-Smt. Burgupally Shoba & 6 others ......Defendants
To
D-6-Smt, P. Sarala Devi w/o Satish Reddy Hindu 60 years Occ: House Hold R/o Damera Village of Warangal District Rural rep by her GPA - Sri M V Ramana Reddy s/o Buchi Reddy Hindu aged 59 years occ: Business R/o H No: 12-6-100 Ramannapet Warangal
D-7 Sri M V Ramana Reddy s/o Buchi Reddy Hindu aged 59 years occ: Business R/o H No: 12-6-100 Ramannapet Warangal and Building Complex beside Santhoshi Matha Temple Hunter Road Hanmakonda Warangal Town
Please take Notice that the above Suit is filed against your for Declaration and direction to demolish the structures and to handover the Possession to Plaintiff and the **suit is posted on 30-11-2023** for your appearance. You are hereby required to attend in person or through an advocate in the court on the above date at 10-30 AM in default the suit will be hear and decided in your absence.
"By Order of the Court"
Y V VISHWSHWESWAR RAO
Advocate for the Plaintiff
Hanmakonda Warangal
Dt: 5-10-2023 Ph: 9849067900

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి నా క్లయింట్లు అగు 1) **శ్రీ చంద్రపాల్ పూదోట,** తండ్రి: బాలా రాయన్న పూదోట, వృత్తి: వ్యాపారం, నివాసం ఇ.నెం. 4-22, తిమ్మరాయన్‌పహాడ్, వరంగల్ జిల్లా మరియు 2) **కె.ఫణీంద్రకుమార్,** తండ్రి: కె.వేణుగోపాల్‌రావు, వృత్తి: వ్యాపారం, నివాసం ఫ్లాట్ నెం. 402, SS Castle Apartment మనోవికాస్‌నగర్, NIMH దగ్గర, ఓల్డ్ బోయిన్‌పల్లి గార్ల కోరిక మేరకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా!

నా క్లయింట్స్ అగు **1) శ్రీ చంద్రపాల్ పూదోట మరియు 2) కె.ఫణీంద్రకుమార్ గార్లు** ఈ క్రింది దాఖలా షెడ్యూలు ఆస్థిని కొనుగోలు చేయుటకు గాను శ్రీమతి పింగిళి జ్యోతి, భర్త: పి.శివశేషుబాబు, వయస్సు 62 సం.రాలు, వృత్తి: రిటైర్డ్ ఉద్యోగి, నివాసం: ఫ్లాట్ నెం. 110, వెంకటసాయి కాలనీ, చౌదరిగూడ, నారపల్లి, బోడుప్పల్, హైదరాబాద్ గారితో విక్రయ ఒప్పందం కుదుర్చుకొని విక్రయ దస్తావేజు వ్రాయించుకొని పెద్దమొత్తంలో రూపాయలు బయానాగా ఇచ్చి, ఈ క్రింది దాఖలా షెడ్యూల్ ఆస్థిని రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు సిద్ధంగా ఉన్నారు.

ఇట్టి క్రింద పేర్కొన్న దాఖలా షెడ్యూల్ ఆస్థిపై ఎవ్వరికైనా అభ్యంతరాలు గాని, ఆక్షేపణలు గాని లేదా ఏ ఇతర క్లైములు గాని ఉన్నఎడల ఈ ప్రకటన వెలువడిన "7" రోజులలోపల ఈ క్రింద చూపబడిన అడ్రసుకు తగిన దస్తావేజుల యుక్తంగా సంప్రదించగలరు. లేనియెడల ఎవ్వరికీ ఎటువంటి అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని, క్లైములు గాని లేవని తలంచి ఈ క్రింది దాఖలా షెడ్యూలు ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయించుకొనగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని పరిగణలోకి తీసుకొనబడవని గమనించగలరు.

**దాఖలా షెడ్యూలు ఆస్తి**

ప్లాటు నెం. 28 మరియు 29 (పార్టు) లో గల 316.40 చ.గ.ల ఖాళీ జాగా (అనగా మొత్తం విస్తీర్ణం 2231.94 చ.గ.లలో నుండి 316.40 చ.గ.ల ఖాళీస్థలం, కాకాజీకాలనీ, హన్మకొండ (L.P.No. 47/66) లో గల ఖాళీ ప్లాటు యొక్క హద్దులు: **తూర్పు:** KR&MS రెడ్డి కాంప్లెక్స్, **పడమర:** పింగిళి జ్యోతి (అమ్మినవారి) గారి మిగతా భూమి, **ఉత్తరం:** 50' ఫీట్ల రోడ్డు, **దక్షిణం:** పింగిళి జ్యోతి (అమ్మిన వారి) గారి మిగతా భూమి.

తేది: 7-10-2023
ఇట్లు సం/-
**పెండ్యాల వరప్రసాద్, అడ్వకేట్**
ఇ.నెం. 11-23-2077, టీచర్స్ కాలనీ, గణేష్‌నగర్, దేశాయిపేట రోడ్డు, వరంగల్ సెల్: 8121068542

**CHANDA KANTHAIAH MEMORIAL GOVERNMENT ARTS & SCIENCE COLLEGE**
(Approved by AICTE, New Delhi & Affiliated to Kakatiya University)
Warangal - 506002,
(Accredited with "B" Grade by NAAC)

**ADMISSION NOTIFICATION FOR CATEGORY "B" SEATS FOR THE ACADEMIC YEAR 2023-24**

| Course | ICET Counselling Code | Intake | Category 'B' Seats (30%) |
|---|---|---|---|
| MBA | CKMD | 60 | 18 |

Application forms can be had from College Office on all the working days from 10.00 am to 4.00 pm Last date: 10-10-2023.

Dr. G.K.Kumar, Director
Cell: 9866448664

Dr. G.Shashidhar Rao
Principal, Cell: 9390100634